ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 29.07.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. వివిధ మంత్రిత్వ శాఖలు, విభాలు సమన్వయం పెంచుకుని ఒక టీం గా పని చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు.
2. పబ్లిక్ పరీక్షల అవకతవకల నివారణ సవరణ బిల్లు పై చర్చను ఈరోజు లోక్ సభ లో కొనసాగిస్తారు
3. పాకిస్థాన్ ఆక్రమిత జమ్ము కాశ్మీర్ లో మాన హక్కుల ఉల్లంఘన పై స్వతంత్ర దర్యాప్తు జరపాలని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ సంస్థ చెప్పింది.
4. గ్లాస్గో కామన్వెల్త్ క్రీడలలో పది వేల మీటర్ల పోటీలో ఆసియన్ గేమ్స్ విజేత గుల్ వీర సింగ్ వెండి పతకం గెలుచుకున్నారు.

------------------------------------

## PM SECRETARY HIGH LEVEL MEET

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నివాసంలో ప్రభుత్వ కార్యదర్శులతో రెండో ఉన్నత స్థాయి సమావేశానికి అధ్యక్షత వహించారు. ఆర్థిక, వాణిజ్య, పరిశ్రమలు, సాంకేతిక రంగాలకు సంబంధించిన మంత్రిత్వ శాఖలు, విభాగాల భవిష్యత్తు కార్యాచరణను ఆయన సమీక్షించారు. 'వికసిత్ భారత్' లక్ష్యాల సాధనను వేగవంతం చేయడంపై ఈ సమావేశం ప్రధానంగా దృష్టి సారించింది. మంత్రిత్వ శాఖలు విభాగాల మధ్య సమన్వయం పెంచాలని, అధికారులందరూ ఒకే ఉమ్మడి లక్ష్యంతో పనిచేయాలని మోదీ పిలుపునిచ్చారు. విభాగాలు పరస్పర సమన్వయంతో కలిసి పనిచేసి సమగ్ర ఫలితాలను సాధించేందుకు అడ్డంకులు తొలగించాలని ఆయన చెప్పారు. ప్రజల కేంద్రంగా సాగే పాలన ప్రాముఖ్యతను ప్రస్తావిస్తూ, ప్రతి నిర్ణయం, విధానం ప్రజలే కేంద్రబిందువుగా ఉండాలని ప్రధానమంత్రి అన్నారు. దేశంలో మౌలిక

సదుపాయాలపై భారీ పెట్టుబడులు పెడుతున్నప్పటికీ, స్వదేశీ సాంకేతికతలను అభివృద్ధి చేయడంపై, కీలక రంగాలలో దేశీయ సామర్థ్యాలను పెంపొందించడంపై సమాన ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన స్పష్టం చేశారు. ఇంధన భద్రత జాతీయ భద్రత, ఆర్థిక స్థిరత్వం పౌరుల సంక్షేమంతో ముడిపడి ఉందని పేర్కొన్న ఆయన, ఆవిష్కరణలు, వేగవంతమైన సామర్థ్య పెంపుదల ద్వారా ఇంధన రంగంలో స్వయంసమృద్ధి సాధించాలని కోరారు. సాంకేతికత పెరుగుతున్న వినియోగంతో పాటు సైబర్ సెక్యూరిటీపై గట్టి దృష్టి పెట్టాలని, ఎదురవుతున్న సైబర్ ముప్పులపై నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ప్రధాని నరేంద్ర మోదీ సూచించారు. సైబర్ సెక్యూరిటీ వ్యవస్థలో యువ ఆవిష్కర్తలు, పారిశ్రామికవేత్తలు పెద్దఎత్తున భాగస్వాములు కావాలని, ఇదొక దేశవ్యాప్త ఉద్యమంగా ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు. తప్పుడు సమాచారాన్ని నిరాధారమైన భయాలను తిప్పికొట్టడానికి వ్యూహాత్మక రంగాలపై ముందుగానే స్పందించేలా సమాచార ప్రసరణ ఉండాలని ఆయన చెప్పారు. కొత్త సవాళ్లను చురుకుదనంతో, ఆవిష్కరణలతో ఎదుర్కొంటూ ప్రభుత్వం ఎల్లప్పుడూ చైతన్యంతో భవిష్యత్తును దృష్టిలో ఉంచుకునేలా ఉండాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో క్యాబినెట్ కార్యదర్శి, కీలక మంత్రిత్వ శాఖలు  విభాగానికి చెందిన కార్యదర్శులు, ప్రధాన మంత్రి కార్యాలయానికి చెందిన సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

**NSD**

**----------------------------**

**Public Examinations Bill**

2026 పబ్లిక్ ఎగ్జామినేషన్స్ సవరణ బిల్లుపై చర్చను లోక్ సభలో ఈ రోజు తిరిగి ప్రారంభిస్తారు. ఈ చట్టంలో పదేళ్ల వరకు జైలు శిక్ష, పది కోట్ల రూపాయల వరకు జరిమానా, దోషుల ఆస్తులను జప్తు చేయడం వంటి కఠినమైన శిక్షలతో సహా అనేక ముఖ్యమైన నిబంధనలు చేర్చారు. కేసులను సత్వరమే పరిష్కరించేందుకు, ప్రతి రాష్ట్ర ప్రభుత్వం కేంద్రపాలిత ప్రాంతాల యంత్రాంగం రోజువారీ విచారణ కోసం ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలని ఈ చట్టం నిర్దేశించింది.  పోలీస్ స్టేషన్‌లో సమాచారం నమోదైన తేదీ

నుండి రెండు నెలల్లోపు దర్యాప్తు పూర్తి చేయాలని ఇది స్పష్టం చేస్తోంది. చార్జిషీట్ దాఖలైన తేదీ నుండి మూడు నెలల్లోపు విచారణ ముగియాలి. ఈ బిల్లును సభలో ప్రవేశపెడుతూ సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు పెన్షన్ల శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ, దేశ విద్యార్థులు యువత సంక్షేమాన్ని పరిరక్షించడానికి ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతను ఈ కొత్త చట్టం పునరుద్ఘాటిస్తోందని అన్నారు. భారత పార్లమెంటు చరిత్రలో ఇది మైలురాయి లాంటి చట్టమని డాక్టర్ సింగ్ పేర్కొన్నారు. ఇటీవలి పేపర్ లీక్ సంఘటనలను పరిగణనలోకి తీసుకుని, అక్రమాలను అరికట్టడానికి చట్టపరమైన నిబంధనలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ప్రధానమంత్రియే స్వయంగా నిర్ణయించుకున్నారని డాక్టర్ సింగ్ చెప్పారు.

**S/B – JITHENDRA SINGH**

ఈ చర్చలో పాల్గొన్న కాంగ్రెస్ సభ్యుడు గౌరవ్ గొగోయ్ మాట్లాడుతూ, విద్యా రంగానికి సంబంధించి ప్రభుత్వానికి ఎలాంటి చిత్తశుద్ధి లేదని, నిజమైన సంస్కరణలు తెచ్చే ఉద్దేశం లేదని ఆరోపించారు. ఈ కొత్త బిల్లు కేవలం మునుపటి చట్టానికి సవరణ మాత్రమేనని, ఇదొక కంటితుడుపు చర్య అని ఆయన అన్నారు.

**S/B – GOURAV GOGOY**

బీజేపీ ఎంపీ బన్సూరి స్వరాజ్ సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ అఖిలేష్ యాదవ్ తదితర సభ్యులు పాల్గొని ప్రసంగించారు.

**NSD**

---------------------------

## MORN. MHA- SSB RULES

కేంద్ర హోంమంత్రిత్వ శాఖ 'సశస్త్ర సీమా బల్ కంబాటెస్ట్ జనరల్ డ్యూటీ గ్రూప్ 'సి' పోస్టుల నియామక నిబంధనలు, 2026'ను నోటిఫై చేసింది. దీని ప్రకారం ప్రతి నియామక సంవత్సరంలో కానిస్టేబుల్ పోస్టుల భర్తీలో యాభై శాతం ఖాళీలను మాజీ అగ్నివీరుల కోసం రిజర్వ్ చేస్తారు. ఈ నోటిఫికేషన్ అసిస్టెంట్ సబ్-ఇన్‌స్పెక్టర్ హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ పోస్టుల కోసం 2011లో జారీ చేసిన నియామక నిబంధనలను రద్దు చేసింది. ఈ కొత్త నిబంధనలు ఈ నెల 27న అధికారిక గెజెట్‌లో ప్రచురించబడిన తేదీ నుండి అమల్లోకి

వచ్చాయి. నోటిఫికేషన్ ప్రకారం, కానిస్టేబుల్ నియామకం ప్రత్యక్ష నియామకం, డిప్యూటేషన్, రీ-ఎంప్లాయ్‌మెంట్ రెమ్యునరేషన్ ద్వారా జరుగుతుంది.

**NSD**

---------------------------

**GOV. - SUGAR STOCK**

దేశవ్యాప్తంగా ఉన్న షుగర్ డీలర్లపై ఈ ఏడాది ఆగస్టు 1 నుండి నవంబర్ 30 వరకు స్టాక్ హోల్డింగ్ పరిమితులను విధించాలని ప్రభుత్వం నిర్ణయించింది. హోర్డింగ్‌ను అరికట్టడానికి, speculative వ్యాపారాన్ని నిరుత్సాహపరచడానికి సహేతుకమైన ధరలకు చక్కెర నిరంతర లభ్యత ఉండేలా చూడడానికి ఈ చర్య దోహదపడుతుందని వినియోగదారుల వ్యవహారాలు, ఆహార ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖ తెలిపింది. షుగర్ డీలర్లందరూ తమ చక్కెర నిల్వలను ప్రకటించాలని, ఆహార ప్రజా పంపిణీ శాఖకు చెందిన portal ద్వారా ప్రతి వారం తమ స్టాక్ వివరాలను అప్‌డేట్ చేయాలని మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది.

**NSD**

---------------------------

**PoJK DEATH TOLL**

పాక్ ఆక్రమిత జమ్మూ కాశ్మీర్‌లో జరిగిన ప్రభుత్వ అణచివేతలో గత రెండు రోజుల్లో మరణాల సంఖ్య 30కి పెరిగింది, ఇంకా అనేక మంది గాయపడ్డారు. జాయింట్ అవామీ యాక్షన్ కమిటీ తెలిపిన వివరాల ప్రకారం, పాకిస్తాన్ సైన్యం వేలాది మంది శాంతియుత నిరసనకారులపై కాల్పులు జరపడంతో సోమవారం 25 మంది, మంగళవారం మరో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. గత కొన్ని నెలలుగా పాకిస్తాన్ అధికారులకు వ్యతిరేకంగా పీవోకేలో తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయి., పీవోకేలో నిరసనకారులపై భద్రతా బలగాలు ప్రాణాంతక బల ప్రయోగానికి పాల్పడిన నివేదికలపై స్వతంత్ర పారదర్శక విచారణ జరపాలని అమ్నెస్టీ ఇంటర్నేషనల్ డిమాండ్ చేసింది. అంతేకాకుండా, కమ్యూనికేషన్ సేవలను పునరుద్ధరించాలని, మీడియాకు స్వతంత్ర పరిశీలకులకు ఆ ప్రాంతంలోకి ప్రవేశం కల్పించాలని పాకిస్తాన్ అధికారులను కోరింది.

**NSD**

---------------------------

**REV. RAIN KERALAM**

కేరళలోని మొత్తం 14 జిల్లాలకు గానూ ఏడు జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందంటూ 'ఎల్లో అలర్ట్' జారీ చేశారు. అక్కడక్కడా భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున కేరళలోని పతనంతిట్ట, కొట్టాయం, ఎర్నాకుళం, కోజికోడ్, వయనాడ్, కణ్ణూర్ కాసర్‌గోడ్ జిల్లాలు నేడు ఎల్లో అలర్ట్ కింద ఉన్నాయి. నిన్న రాత్రి పది జిల్లాలు ఎల్లో అలర్ట్ పరిధిలో ఉన్నాయి.

**NSD**

**-----------------------------**

**FURTHER ADD NT. CWG**

కామన్వెల్త్ క్రీడలలో, ఆసియా క్రీడల కాంస్య పతక విజేత గుల్‌వీర్ సింగ్ అద్భుతమైన ప్రదర్శన కనబరిచి పురుషుల 10,000 మీటర్ల విభాగంలో చారిత్రాత్మక రజత పతసాన్ని సాధించారు. ఈ ఈవెంట్‌లో పోడియం ఫినిష్ సాధించిన తొలి భారతీయుడిగా ఆయన రికార్డు సృష్టించారు. 27:49.78 సెకన్ల సమయంలో గమ్యస్థానాన్ని చేరిన గుల్‌వీర్ సింగ్ రజతం కైవసం చేసుకున్నారు. ఆస్ట్రేలియాకు చెందిన కై రాబిన్సన్ 27:48.93 సెకన్లతో స్వర్ణం సాధించారు.

పురుషుల 55 కేజీల బాక్సింగ్ క్వార్టర్ ఫైనల్స్‌లో భారత బాక్సర్ మాందేంగ్‌బామ్ జదుమణి సింగ్ దేశానికి కనీసం కాంస్య పతకాన్ని ఖాయం చేశారు. సెమీఫైనల్స్‌కు చేరుకున్న మూడో భారతీయ బాక్సర్‌గా ఆయన నిలిచారు. మహిళల 69 కేజీల వెయిట్‌లిఫ్టింగ్ విభాగంలో హర్జిందర్ కౌర్ రజత పతకం సాధించి దేశ పతకాల పట్టికకు మరో పతకం చేర్చారు. ఇప్పటివరకు ఒక స్వర్ణం, ఐదు రజతాలు, ఒక కాంస్యం భారత్ ఖాతాలో చేరాయి.

**NSD**

**-----------------------------**

**PM SECRETARY HIGH LEVEL MEET:** Prime Minister Narendra Modi chaired the second high-level meeting with Secretaries to the Government

at his residence yesterday. He reviewed the future action agenda of Ministries and Departments dealing with Finance and Economy, Commerce and Industry, and Technology sectors. The meeting focused on accelerating progress towards the goals of Viksit Bharat. Mr Modi called for stronger team building across Ministries and Departments, urging officers to work with a shared sense of purpose. He emphasised the need to break horizontal and vertical silos so that departments function in close coordination and deliver integrated outcomes. Highlighting the importance of citizen-centric governance, the Prime Minister said, the people of India must remain at the centre of every decision and policy. He stressed that while India is making significant investments in infrastructure, equal priority must be given to developing indigenous technologies and building domestic capabilities in critical sectors. Mr Modi said energy security is closely linked with national security, economic stability and citizens' welfare and called for self-reliance in the energy sector through innovation, diversification and accelerated capacity creation. The Prime Minister emphasised that the growing use of technology must be accompanied by a strong focus on cybersecurity and constant vigilance against emerging cyber threats. He called for greater participation of young innovators and entrepreneurs in the cybersecurity ecosystem, saying it should evolve into a nationwide movement. Mr Modi also emphasised proactive communication on strategic sectors to counter misinformation and unfounded fears. It was attended by the Cabinet Secretary, Secretaries of key Ministries and Departments, and senior officials from the Prime Minister's Office.

**MORN. MHA- SSB RULES:** The Ministry of Home Affairs has notified the Sashastra Seema Bal (SSB) Combatised General Duty Group 'C' Posts Recruitment Rules, 2026, under which fifty per cent vacancies shall be reserved for ex-Agniveers for recruitment to the post of Constable (General Duty) in every recruitment year. The notification supersedes the recruitment rules issued in 2011 for Assistant Sub-Inspector (General Duty), Head Constable (General Duty) and Constable (General Duty) posts. The new rules came into effect from the date of their publication in the Official Gazette on 27th of this month. According to the notification,

recruitment for Constable (General Duty) will be carried out through direct recruitment, deputation, re-employment and remuneration.

**PoJK DEATH TOLL (Includes MP-II story Amnesty)**

The death toll in the brutal state crackdown in the Pakistan occupied Jammu and Kashmir (PoJK) has risen to 30 in the past two days, with many more injured. According to the local group, Joint Awami Action Committee (JAAC), the Pakistani military fired on tens of thousands of peaceful protesters, killing 25 people on Monday and five more on Tuesday. The PoJK is currently engulfed with a wave of protests against the Pakistani authorities since months. Meanwhile, Amnesty International has called for an independent and transparent investigation into reports of the use of lethal force against protesters in PoJK by Pakistani forces while urging Pakistani authorities to restore communication services and allow media and independent observers access to the region.

**REV. RAIN KERALAM:** In Keralam, yellow alert indicating isolated heavy rain has been issued in seven of the 14 districts. ***Pathanamthitta, Kottayam, Ernakulam, Kozhikode, Wayanad, Kannur and Kasaragod districts in Keralam are under yellow alert today, indicating the possibility of isolated heavy rain. Ten districts were under yellow alert last night. Heavy rain is likely to continue across Keralam until Saturday. Moderate rainfall has been reported across the state since early this morning.***

**FURTHER ADD NT. CWG**

In the Commonwealth Games, Asian Games bronze medallist Gulveer Singh produced a remarkable performance to win a historic silver medal in the men's 10,000 metre today, becoming the first Indian to secure a podium finish in the event. The Indian clocked 27:49.78 seconds to claim silver, narrowly finishing behind Australia's Ky Robinson, who won gold. Indian boxer Mandengbam Jadumani Singh assured the country of at least a bronze medal after outclassing Mwale Mwengo in the men’s 55kg quarterfinals in the boxing competitions at the Commonwealth Games 2026

in Glasgow today. India’s Harjinder Kaur added another medal to the country’s tally at the Commonwealth Games 2026, clinching the silver medal in the women’s 69kg weightlifting competition today. This is the seventh medal for India in weightlifting, with one gold, five silver and one bronze medal.

**GOV. - SUGAR STOCK:** The Government has decided to impose stock holding limits on sugar dealers across the country from the 1st of August till the 30th of November this year. The Ministry of Consumer Affairs, Food and Public Distribution said the move is aimed at curbing hoarding, discouraging speculative trading and ensuring the continuous availability of sugar at reasonable prices. The Ministry said all sugar dealers will be required to declare their sugar stocks and update their stock position every week on the Department of Food and Public Distribution's online portal,. It added that the Department will closely monitor the sugar market and take all necessary measures to ensure adequate availability of sugar at reasonable prices.